# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం - 14 - మార్చి - 2026 : పేజీలు 8


## మహిళా సాధికారతకు స్ఫూర్తి కవయిత్రి మొల్ల..

○ ఏఆర్ డిఎస్పీ నీలకంటేశ్వర రెడ్డి ○ ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



**అనంతపురం. మార్చి 13 మనంన్యూస్‌ప్రతినిధి :** మహిళాసాధికారతకు స్ఫూర్తి కవయిత్రి మొల్ల యని ఏ.ఆర్. డి.ఎస్.పి నీలకంటేశ్వర రెడ్డి పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రముఖ కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను

మిగతా 2లో

## పుష్పయాగోత్సవంలో పరిమళించిన ఖాద్రీ నరసింహస్వామి

➲ స్వామి వారికి వివిధ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనం

➲ తిరుమడ వీధులకు తరలివచ్చిన భక్తాదులు



**కదిరి, మార్చి13 మనంన్యూస్ :** కదిరి దేవదేవుని మహోత్సవాల్లో భాగంగా పుష్పాలంకరణలో శుక్రవారం బ్రహ్మోత్సవాలలో చివరి అవతారంలో అత్యంత మహిమాన్వితమైన ఘట్టంగా భావించబడుతోంది. పుష్పాలంకరణలో స్వామి వారు భూషితుడై స్వామి వారు భక్తులకు దర్శనమివ్వనున్న ఈ దివ్యక్షణం కోసం వేలాది మంది భక్తులు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు.రాత్రివేళ తిరువీధులలో జరిగే స్వామివారి పవిత్ర ఊరేగింపు భక్తి తరంగాలను రెట్టింపు చేయనుంది. వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నినాదాలు, "గోవిందా.. గోవిందా" అనేజయధ్వానాలతోకదిరి పట్టణం అంతా ఆధ్యాత్మిక కాంతితో ప్రకాశించనుంది. దీపాల వెలుగుల్లో, పుష్పాల సుగంధాల్లో, హారతుల మధ్య స్వామివారి దివ్యమూర్తి దర్శనం భక్తుల హృదయాలను పరవశింపజేయనుంది. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కృప కటాక్షాన్ని పొంది పాప విముక్తి పొందవచ్చు. ముఖ్యంగా ఉత్సవాన్ని సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసినటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యం

మిగతా 2లో

# చంద్రన్న వచ్చాకే కరవు నేలపై నీరు పారింది

- ✦ సబ్సిడీలు, ప్రోత్సాహకాలు లేకుండా రైతు సాగు చేసే రోజులు రావాలి
- ✦ అన్నదాత సుఖీభవ 3వ విడత కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాలసునీత
- ✦ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- ✦ అన్నదాత సుఖీభవ 3వ విడుత కింత రైతుల ఖాతాల్లో రూ.6వేల జమ
- ✦ రాప్తాడు నియోజకవర్గంలో 51,500మంది రైతులకు రూ.30.90కోట్ల చెక్కు అందజేత
- ✦ పీఏబీఆర్ కుడి కాలువకు అదనంగా ఒక టీఎంసీ నీరు కేటాయించాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి





**అనంతపురం, మార్చి 13 మనం న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014లో ముఖ్యమంత్రి అయ్యాకనే.. కరవు నేలపై నీరు పారిందని ఆ రోజులు ఎప్పటికీ మర్చిపోలేమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఆమె జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో పీ.ఎం.ఎం.ఎస్.వై పథకం ద్వారా 40శాతం సబ్సిడీతో చేపపిల్లలను వదిలే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలమూరు చెరువు వద్ద ఎమ్మెల్యే సునీతో పాటు రైతులు, మత్స్యకారులు, టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 32వేలు చేప పిల్లలను వదిలారు. అలాగే రాప్తాడు చెరువులోకి 9వేల 200లు, మదిగుబ్బ చెరువులోకి 7వేల 900, తోపుదుర్తి చిన్న చెరువులోకి 4వేల 600, తోపుదుర్తి పెద్ద చెరువులోకి 11వేల 800 మొత్తం 65వేల 500 చేపపిల్లలను ఆయా గ్రామాల సాగునీటి చెరువులలోకి వదిలారు. ఆ తర్వాత అన్నదాత సుఖీభవ మూడవ విడత పంపిణీలో భాగంగా అనంతపురం రూరల్ మండలం ఆలమూరు గ్రామంలోని రైతు సూర్యనారాయణ పొలంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మెల్యే సునీత రైతులతో సమావేశమయ్యారు. అరటి, మొక్కజొన్న, చీని పంటలను పరిశీలించి రైతులతో పంటల స్థితిగతులను తెలుసుకున్నారు.వివిధ పంటఏలో సాగు, ఉత్పత్తి, దిగుబడి, మార్కెటింగ్ లో ఉన్న సమస్యల్ని చర్చించారు. రైతులు ఒక యూనిటీగా ఏర్పడి పంటల ఉత్పత్తి పంటల మార్కెటి ంగ్ పై దృష్టి సారించాలని కలెక్టర్ రైతులకు సూచించారు. అనంతరం అన్నదాత సుఖీభవకి సంబంధించిన మెగా చెక్కును అందజేశారు. రాప్తాడు నియోజక వర్గంలో సుమారు 51వేల 500మంది రైతులకు 3వ విడుతలో రాష్ట్రం రూ.20.60 కోట్లు, కేంద్రం రూ.10.30 కోట్లు మొత్తం రూ.30.90 కోట్లు జమ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు 20వేల రూపాయలు అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం 3వ విడుత 6వేలతో కలిపి మొత్తం 20వేల రూపాయలు అందజేశామన్నారు. గత వైసిపి

మిగతా 2లో

# రైతన్నల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం



ఎమ్మెల్యే టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు

**అమరాపురం, మార్చి 13, మనంన్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతన్నల కళ్ళల్లో ఆనందం చూడాలన్న ధ్యేయంతోనే రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎంఎస్ రాజు తెలిపారు. అమరాపురం మండలం, పంచాయతీ కేంద్రమైన అగ్రహారం గ్రామంలో శుక్రవారం అన్నదాత సుఖీభవ మూడో విడత, పీఎం కిసాన్ 22వ విడత నిధులను మండల రైతులకు అయన చేతులమీదుగా విడుదల చేసారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర బాలల పరి రక్షణ కమిషన్ బోర్డు సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్క లిగ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మడకశిర నియోజక వర్గంలోని 43,300మంది లబ్ధిదారులైన రైతులకు రూ 25.34 కోట్లు నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనిలో అమరాపురం మండలం లోని 9250 మంది రైతులకు గాను రూ అన్నదాత సుఖీభవ రూ 3.70కోట్లు, పిఎం కిసాన్ 8827 మంది రైతులకు గాను రూ 1.77 కోట్లు మొత్తం రెండు కలసి రూ 5.47 కోట్లు నిధులు విడుదల చేసినట్లు అయన వివరించారు.అదేవిదంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, రైతు సేవలో ప్రభుత్వం సేవలను అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో

మిగతా 2లో





## ఉచిత క్యాన్సర్ టీకా బాలికలకు వరం

సద్వినియోగ పరుచుకోవాలని ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి




**రాయదుర్గం మార్చి 13 మనంన్యూస్ :** మహిళలను వేధిస్తున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రభుత్వం నడుం బిగించిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం సర్వైకల్ క్యాన్సర్ టీకా మందు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 15 ఏళ్ల లోపు బాలికలకు ఉచిత హెచ్‌పివి టీకా పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. సాధారణంగా బయట మార్కెట్‌లో దాదాపు రూ.10వేల వరకు ధర పలికే ఈ ఖరీదైన వ్యాక్సిన్‌ను, పేద మరియు మధ్య తరగతి బాలికల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం

మిగతా 2లో

## రైతన్నల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్,మడకశిర, గుడిబండ ఏఓలు వడ్డే తిమ్మప్ప, వీరనరేష్, రైతు సేవ కేంద్రం అధికారులు, అమరాపురం ప్రాథ మిక సహకార సంఘం అధ్య క్షులు.ఎన్. గణేష్, టిడిపి మండల కన్వీనర్ ఇ. కృష్ణమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, మాజీ సర్పంచ్ చంద్ర శేఖర్ గౌడ, టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు పిఎస్ మారుతి ప్రసాద్,టిడిపి మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్, సింగల్ విండో డైరెక్టర్లు, దాదాపీర్, ధనుంజయ, తదితరులు,రైతులు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## పుష్పయాగోత్సవంలో పరిమలించిన ఖాద్రీ నరసింహస్వామి

కలగ కుండా ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసులు రెడ్డి ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు భద్రత పటిష్టంగా మరియు వాలంటీర్ల సహాయంతో పోలీసులు ఉన్నతాధికారులు ఉత్సవ కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేశారు . స్వామివారిని తిలకించడానికి తిరుమడ వీధుల్లో భారీ ఎత్తున స్థానిక ప్రజలు సుదూర ప్రజలు స్వామివారి కృపకు పాత్రులయ్యారు.





# చంద్రన్న వచ్చాకే కరవు నేలపై నీరు పారింది

ప్రభుత్వం 20వేలు, 30వేలు ఇస్తామని అబద్ధపు హామీలు ఇచ్చారన్నారు. కనీసం రూ.13,500 కూడా రైతులందరికి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు అకౌంట్లో డబ్బు జమ చేశారని.. ఈరోజు ప్రతి రైతు కళ్లలో ఆనందం కనిపిస్తోందన్నారు. ఒకప్పుడు నీరు లేక అల్లాడిన ఈ ప్రాంతంలో చెరువులను నింపుకొని చేప పిల్లలు వదిలేవరకు వచ్చామన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీనీవా నీరు తీసుకురావడం వలన సాధ్యమైందన్నారు. ప్రస్తుతం పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా చెరువులకు నీరు అందిస్తున్నారని అయితే నిర్దేశిత చెరువులకు నీరు అందాలంటే మరొక టీఎంసీ అదనంగా నీరు విడుదల చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. పీఏబీఆర్ కుడికాలువ ద్వారా నీరు అందక చాలా ప్రాంతాల్లో గొడవలు జరిగాయన్నారు. కాలువ గట్ల మీద రాత్రి వేళల్లో పహారా కాయాల్సిన పరిస్థితి కూడా ఉండేదన్నారు. ఇలాంటి పరిస్థితిని మార్చేందుకు హంద్రీనీవా కాలువను పీఏబీఆర్ కుడికాలువను అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఒప్పుకున్నట్లు చెప్పారు. అసెంబ్లీలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు. కేవలం నాలుగున్నర కోట్ల రూపాయలు విడుదల చేస్తే అది సాధ్యమవుతుందని.. జిల్లా కలెక్టర్ కూడా ఈ విషయంలో చొరవ చూపుతున్నారన్నారు. త్వరలోనే ఆ కల సాకారం అవుతుందన్నారు. రైతులంతా ఒకే రకం పంటలు వేసి ఎక్కడ నష్టపోవద్దని మరోసారి పరిటాల సునీత సూచించారు. తాను కూడా తన వ్యవసాయ క్షేత్రంలో పంటలు సాగు చేయాలనుకున్నప్పుడు చాలామంది రైతులను, నిపుణులను సంప్రదించి పంటలను మారుస్తున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ రైతుల విషయంలో చేసిన సలహాలు చాలా విలువైనవని త్వరలోనే ఆయనతో ఒక సమావేశం నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. రాప్తాడు నియోజకవర్గం ప్రాంతానికి నీరు ఇస్తే రైతులు బంగారు పంటలు పండిస్తారని అన్నారు. నీరు మార్కెటింగ్ సౌకర్యం ఉంటే రైతులకు ఎలాంటి సబ్సిడీలు అవసరం ఉండదని... అలాంటి రోజులు మనం చూడాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు.

## ఉచిత క్యాన్సర్ టీకా బాలికలకు వరం

అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పూర్తి ఉచితంగా అందజేస్తోందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన బాలికలు 2907 మంది ఉన్నారన్నారు. మహిళల్లో సాధారణంగా 30 నుండి 40 ఏళ్ల వయస్సులో ఈ క్యాన్సర్ లక్షణాలు బయటపడుతుంటాయని, అయితే 15 ఏళ్ల లోపే ఈ టీకా వేయించడం వల్ల భవిష్యత్తులో ఈ క్యాన్సర్ బారిన పడకుండా రక్షణ పొందవచ్చన్నారు. బాలికల ఆరోగ్యమే సమాజానికి బలం. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ గొప్ప అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 14 ఏళ్లు నిండి, 15 ఏళ్ల లోపు వయస్సు ఉన్న బాలికల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి, తమ పిల్లలకు తప్పని సరిగా టీకా వేయించాలని ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, కౌన్సిలర్లు ప్రశాంతి, బుళ్లారి జ్యోతి, మాజీ కౌన్సిలర్లు గాజుల వెంకటేశులు, పురుషోత్తం, బండి భారతి, సంపత్ కుమారి, పూజారి తిప్పయ్య, ధనర్జున, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారతకు స్ఫూర్తి కవయిత్రి మొల్ల..

ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్. డిఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఆర్ డిఎస్పీ నీలకంటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించిన మొల్ల తన అద్భుత ప్రతిభతోరామాయణాన్ని'అత్యంత సరళమైన తెలుగులో రచించి చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఎటువంటి రాజపోషణ లేకుండా, కేవలం భక్తితో ఆమె చేసిన సాహిత్య కృషి నేటి తరానికి, ముఖ్యంగా మహిళా సాధికారతకు గొప్ప స్ఫూర్తియని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) పవన్ కుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్ , రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్ , లక్ష్మీనారాయణ, బి సూపరింటెండెంట్ ప్రసాద్ , పలువురు పోలీసు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది హోంగార్డులు పాల్గొని అక్షర తపస్విని మొల్ల గారికి పుష్పాంజలి ఘటించారు

## అనంతపురం అర్బన్ సబ్ రిజిస్టర్‌గా కవిరాజు



**అనంతపురం. మార్చి 13 మనం న్యూస్ ప్రతినిధి** : అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్ గా నియమితులైన కవిరాజు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేసారు.తాజాగా గ్రూప్ -2 పోస్టుకు ఎంపిక కావడంతో సబ్ రిజిస్టర్ గా పోస్టింగ్ రావడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సబ్‌రిజిస్టర్‌కవిరాజుకుఉద్యోగులు పుష్పగుచ్చాలుఅందజేసిశుభాకాంక్షలు తెలియజేశారు.

# శుద్ధమయిన నీటికి...స్వచ్ఛమయిన సంకల్పం

- ప్రజల కలను సాకారం చేసిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు
- రాయదుర్గం నియోజకవర్గానికి రూ.390కోట్ల జల్ జీవన్ మిషన్ మంజూరు
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు

**రాయదుర్గం మార్చి 13 మనం న్యూస్ :**

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సంకల్పంతో రాయదుర్గం నియోజకవర్గ ప్రజల దాహార్తి తీర్చేందుకు రూ.390కోట్ల జల్ జీవన్ మిషన్ నిధులు మంజూరు కావడం నిజంగానే ఈ ప్రాంత వాసులకు శుభవార్త. శుద్ధమయిన జలం అందించేందుకు సంబంధిత నిధుల విడుదలకు ఇవాళ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నేమకల్లు పర్యటన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులకు ఇచ్చిన హామీ మేరకు నిధుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఈ ప్రాంత వాసులపై ఉన్న ప్రత్యేక అభిమానం, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులపై ఉన్న విశ్వాసంతో సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న తాగునీటి సమస్యకు తెరపడింది. రాబోయే 30 సంవత్సరాల పాటు ఎలాంటి కొరత లేకుండా నియోజకవర్గ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందనుంది. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. వెనుకబడ్డ రాయదుర్గం తాగు నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గట్టి హామీ ఇచ్చారు. 2024లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలిసారి చంద్రబాబు నేమకల్లును సందర్శించారు. ఆ సమయంలో నియోజకవర్గఅభివృద్ధికి సంబంధించిన అనేక అంశాలను సీఎంకు విన్నవించారు. ప్రజలు ఎదుర్కొం టున్న అత్యంత జటిలమైన సమస్యల్లో తాగునీటి తీవ్రత గురించి వివరించారు. ఈ సమస్యకు అవసరమైన నిధులు కేటాయించి ఓ శాశ్వత పరిష్కారం చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే పై ఉన్న ప్రత్యేక అభిమానంతో సీఎం గట్టి హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర రాజధానికి వెళ్లి మంత్రులు, ఆయాశాఖలఉన్నతాధికారులతోతాగునీటిసమస్య అంశాన్ని ప్రస్తావిస్తూ వచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన జల్ జీవన్ పథకాన్ని వర్తింప చేయాలని కోరారు. స్థానిక ఇంజనీర్లతో ఈ విషయం గురించి ప్రత్యేకంగా సమీక్షలునిర్వహించారు.ప్రత్యేకశ్రద్ధతోఅందుకు అవసరమైన ప్రతిపాదనలను కూడా సిద్ధం చేయించి ప్రభుత్వానికి నివేదించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఎమ్మెల్యే నిరంతర కృషి, పట్టుదలతో రూ.390 కోట్ల భారీ ప్రాజెక్టుకు ఆమోదముద్ర లభించింది. పీఏబీఆర్ జలాశయం నుంచి అవసరమైన నీటిని రాయదుర్గం నియోజకవర్గానికి తరలించడానికి ఈ పథకం నిర్దేశింపబడింది. అవ సరమైన ప్రాంతాల్లో ఫిల్టర్ పాయింట్లు, పంప్ హౌస్‌లు, రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకులు, ప్రధాన, సరఫరా పైప్ లైన్, సిబ్బంది క్వార్టర్స్, ఇతరత్రా అన్ని ఏర్పాట్లను ఇందులో చేయనున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 153 గ్రామాల పరిధిలోని 55,726 కుటుంబాలకు మంచి నీటిని సరఫరా చేయనున్నారు. ప్రతి ఇంటికి ప్రత్యేక కొళాయి ద్వారా రోజుకు ఒక్కో వ్యక్తికి 55 లీటర్లు ప్రకా రం సరఫరా చేసేలా అంచనాలు సిద్ధం చేశారు. ప్రస్తుత లెక్కల ప్రకారం నియోజకవర్గ పరిధిలో 2,57, 850 మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. 2058 నాటికిఈ సంఖ్య 4,68,207కు పెరగవచ్చని ఓ అంచనా. రాబోయే మూడు దశాబ్దాల వరకు నియోజకవర్గంలో ఏ ఒక్కరికి తాగునీటి సమస్య ఎదురు కాకూడదన్న లక్ష్యంతో రోజుకు 25.75 మిలియన్ లీటర్ల నీటిని అందించే విధంగా పనులు చేపట్టనున్నారు. రూ.390 కోట్ల అతి భారీ వ్యయంతో చేపట్టబోయే ఈ పథకాన్ని రాయదుర్గం నియోజకవర్గానికి వర్తింప చేయడం పట్ల ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు.

జల్ జీవన్ మిషన్ కింద రాయదుర్గాన్ని ఎంపిక చేసినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు. అలాగే ఇందుకు సహకరి ంచిన ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లతో పాటుఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తదితరు లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. వెనుక బడ్డ ప్రాంత అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ప్రత్యేక అభిమానం, ఇక్కడ ప్రజలపై ఉన్న ఆప్యా యత తెలియజేస్తుందన్నారు.

ఈపథకంనిజంగా తమ ప్రాంతానికి ఓ వరమన్నారు. ప్రజలకు మంచి చేయాలన్న ఆయన సంకల్పానికి అనుగుణంగాసకాలంలోపనులుపూర్తి చేయ టానికి చర్యలుతీసుకుంటామన్నారు.వాటిఫలితాలు ప్రజ లకు త్వరితగతిన అందే విధంగా శక్తివం చన లేకుండా పని చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే కాలవ భరోసా ఇచ్చారు. కేవలం మాటలు చెప్పి కాలక్షేపం చేయడం అన్నది తమ ఎమ్మెల్యేపనికాదని, సంకల్పంతో పనిచేసి ప్రజల దాహార్తిని తీర్చడమే తన లక్ష్యమని కాలవ శ్రీనివాసులు నిరూపించారని నియోజక వర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రూ. 12. 66 కోట్ల పనులకు... రూ. 2.30 లక్షల అవినీతి

■ సామాజిక తనిఖీ బృందం బహిరంగ సమావేశంలో వెల్లడి ■ రికవరీ కి ఆదేశించిన డ్వామా పీడీ ఆదేశం



**ధర్మవరం అర్బన్, మార్చి 13, మనంన్యూస్:** ధర్మవరం మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో జరిగిన గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా రూ. 12. 66 కోట్ల పనులకు గానూరూ. 2. 30లక్షలఅవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో డిఆర్పీలు వెల్లడించారు. శుక్రవారం శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండల పరిషత్ కార్యాలయంలో 19వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డ్వామా పీడి విజయ్ ప్రసాద్, ఏ వి,వో నాగేశ్వరరావు, ఎస్ ఆర్ పి సిఆర్ఎన్ మూర్తి, ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటేష్ లు హాజరయ్యారు. వీరి సమక్షంలో ధర్మవరం మండల వ్యాప్తంగా 1.4. 2024 నుంచి 1.4. 2025 వరకు జరిగిన 1288 పనులకు సంబంధించి రూ. 12.66 కోట్లు నిధులు ఖర్చు చేసినపనులపై 12.1. 2026 నుంచి 2.3.2026 వరకు గ్రామస్థాయిలో ఉపాధి హామీ పనులను ఎస్ఆర్పి ఆధ్వర్యంలో డిఆర్పిలు క్షేత్రస్థాయిలో ముమ్మరంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పలు పనులలో అవినీతి అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించారు. జిల్లా ఉన్నతాధికారులు సమక్షంలో జరిగిన అవినీతి పనుల అక్రమాలను డీఆర్పీలు మురళి, ప్రసన్నకుమార్ రెడ్డి, వివరించారు. రూ. 12.66 కోట్ల పనులకు గాను రూ. 2.30,500 అవినీతి జరిగినట్లు వారు రికార్డు మూలకంగా అధికారులకు వివరించారు. గ్రామీణఉపాధిహామీఏపీవో,సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులను, అవినీతి అక్రమాల సొమ్ము రికవరీ చేయాలని డ్వామా పీడి ఆదేశించారు. లేదంటే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. దర్శనముల గ్రామానికి చెందిన రైతు పండ్ల తోట సాగు పై బిల్లులు అందించడం లేదని పిడి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు బిల్లులు చెల్లించాలని ఏపీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు అనిల్ కుమార్ రెడ్డి, సుధాకర్, సాంకేతిక సహాయకులు లక్ష్మీనారాయణ, వేదవతి, చంద్రకళ, భారతి, భాగ్యమ్మ, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి దర్శనం



– ఉమ్మడి అనంతపురం జిల్లా కార్మిక శాఖ కమిషనర్ లక్ష్మీ నరసయ్య వారి బృందం

**అమరాపురం,మార్చి 13,మనం న్యూస్:** అతి పురాతన మైన ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి వారిని ఉమ్మడి అనంతపురము జిల్లా కార్మిక శాఖ కమిషనర్ లక్ష్మీ నరసయ్య, అధికారుల బృందం వారుశుక్రవారందర్శించుకున్నారు. ఈ సందర్బంగా వారు స్వామి వారికీ వివిధ అభిషేకములతో ప్రత్యేక పూజలు జరిపించారు. కార్మిక శాఖ ఉమ్మడి జిల్లాలోని ఏడు మంది అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు స్వామివారి సేవలో పాల్గొని దివ్య దర్శనం పొందారు. మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం స్వీకరించారు. నోలంబరాజులు పాలించిన హేమావతి క్షేత్రం లోని శిల్పకళల ను చూసి వారు అబ్బుర పడ్డారు. వీరితోపాటు నోలంబ వారి గ్రంథ రచయిత, చరిత్ర పరిశోధకులు సిద్దగిరి శ్రీనివాస్ వారి వెంట వచ్చి హేమావతి నోలంబుల చరిత్ర , సిద్దేశ్వర స్వామి. ఆలయసముదా యములోని దొడ్డేశ్వర, మల్లేశ్వర, విరూపాక్షేశ్వర ఆలయాల శిల్పకళలనువివరించారు. ఆలయ విశిష్టతను అయన అధికా రుల బృందం వారికీ స్పష్టంగా తెలియజేశారు. అనంతరం వారు మ్యూజియంను సందర్శించారు. దేవాలయం ప్రధాన అర్చకులు వారికీ శాలువాకప్పి,పూలమాలలువేసిఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రంలో శ్రీ సత్యసాయి జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ అధికారి రమణా రెడ్డి, అధికారులు నరేష్ కుమార్, శేఖర్ బాబు పాల్గొన్నారు.

# మహిళా కోఆపరేటివ్ సొసైటీ ప్రారంభించిన విశాల ఫెర్రర్



**కనేకల్ మార్చి 13 మనంన్యూస్ :** మండలంలోని జనహిత మహిళ కోపరే టివ్ సొసైటీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రనికి ముఖ్య అతిథులుగా విశాల ఫెర్రర్ ఉమెన్ ఎంపవర్మెంట్ డైరెక్టర్ మరియు కృష్ణవేణి ఆర్ డి మరియు ఆర్డిటి సంస్థ సిబ్బంది హాజరై మహిళా కో ఆపరేటివ్ సొసైటీని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఓడిఎస్, మేనేజర్ కోఆర్డినేటర్స్‌గా ఎన్నుకోబడిన వారికి అపాయింట్మెంట్ లెటర్స్‌ను అందజేశారు. అనంతరం విశాల ఫెర్రర్ మాట్లాడుతూ పేదల గుండెల్లో దేవుడు పేదల పెన్నిధి డాక్టర్ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ యొక్క ఆశయం నెరవేర్చడమే లక్ష్యంగా అందరు పని చేస్తామని అన్నారు. ఆయన ఆశయాల మేరకు నేడు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కావున మహిళలు ఇంకా అభివృద్ధి చెన్ఫల్లన్నదే మా అశయం,ఈ సొసైటీ ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి పొందాలని ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. సంజయ్ నగర్ లో ఆర్డిటి సంఘం బడినందు జనహిత మహిళ సొసైటీ రూమ్ కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం లోని ఆయా గ్రామాల నుంది సుమారు 1500 మంది హాజరయ్యారు.



# అమరాపురంలో ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

– ఎంపీపీ ఈరన్న



**అమరాపురం, మార్చి 13,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవశీ ను ఘనంగా నిర్వహించినట్లు ఎంపీపీ ఆర్. ఈరన్న తెలిపారు. మండలంలోని వైసిపి శ్రేణులు పట్టణంలోని వై ఎస్ఆర్ సర్కిల్ చేరుకుని దివంగత మహానేత, అపర భగీరథడు డాక్టర్ వైఎస్ రాజ శేఖర్ రెడ్డి విగ్రహంనకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ వైసిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన విషయంతెల్సిందేనన్నారు. ప్రస్తుతంకూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్మరించి రెడ్ బుక్ రాజ్యాంగ పాలన సాగిస్తున్నా రని అయన తీవ్రఆవేదనవ్యక్తం చేసారు. ఏది ఏమైనను ఏపీలో ఈ రోజు ఎన్నికలు జరిగినను వైసిపికి పట్టంకట్టెందుకు మహిళలు ,పేద ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్ర మంలో వైసిపి మండల కన్వీనర్ త్రిలోక్ నాథ్,తమ్మడేపల్లి సర్ప ంచ్ గిరిజమ్మసదానందగౌడ, వైసిపిబిసి సెల్ అధ్యక్షుడు శివకుమార్, నాయకులు మల్లికార్జున, సిద్దప్ప, బరగూరప్ప,నారాయణ, ఈరక్యాతరాయప్ప ఆటో తిప్పేస్వామి, ప్రసాద్, శివరాజు తదితరులు అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నిబంధనల మేర గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయండి

గ్యాస్ గోడౌన్ తనిఖీలో ఆర్డీవో



**సోమందేపల్లి టౌన్ ఫిబ్రవరి 13 మనంన్యూస్ :** గ్యాస్ సిలిండర్ల పంపిణీలో నిబంధనల మేర నడుచుకోవాలని పెనుగొండ ఆర్డిఓ టి. ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సోమందేపల్లి మండలంలో హెచ్పి గ్యాస్ గోడౌన్‌ను తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న గృహ వాణిజ్య సిలిండర్ల సంఖ్యను ధృవీకరించారు అందుబాటులోఉన్న స్టాక్అవసరమైనస్టాక్‌తో సహా స్టాక్ వివరాలనుసమీక్షించారు. ఈసందర్భంగా డీలర్‌లోకేష్‌తో మాట్లాడారు. సిలిండర్లను హోమ్ డెలివరీ ద్వారా మాత్రమే డెలివరీ చేయాలని, గోడౌన్ నుండి నేరుగా పంపిణీ చేయకూడదని ఆదేశిం చారు. పంపిణీ సక్రమంగా ఉన్నట్లు ధ్రువీకరించారు. కార్యక్రమంలో ఆయన వెంటతాసిల్దార్ మారుతి పాల్గొన్నారు. పాఠశాలలో మిడ్ డే మీల్స్ తనిఖీ చేసిన ఆర్డీవో జిల్లా పరిషత్ పాఠశాలను ఆర్డిఓఆనంద్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు, కట్టెల మీద వంటలు చేయరాదని, గ్యాస్ ద్వారాచేయాలనిసూచించారు. భోజనంలోనాణ్యతతగ్గకుండా చూడాలన్నారు.



# నాణ్యత మైన నిర్మాణం చేయాలి



**ఆత్మకూరు మార్చి 13 మనంన్యూస్ :** సిమెంట్‌రోడ్డు నిర్మాణంనాణ్యతగా చేయాలనిమండలపరిషత్అభివృద్ధిఅధికారిలక్ష్మీనరసింహ కాంట్రాక్టర్లకు సూచిం చారు శుక్రవారంమండల కేంద్రంఆత్మకూరులో జిల్లాపరిషత్ హై స్కూల్ సమీపానచేపడుతున్న సిమెంట్‌రోడ్డునిర్మాణాన్నిపరిశీలించారుపనులు త్వరితగతిన పూర్తిచేయాలనిపేర్కొన్నారు ప్రభుత్వంమార్చి బడ్జెట్‌దృష్టిలో పెట్టుకొని అభివృద్ధిపనులకు మంజూరైననిధులనుపనులుచేపట్టి వినియోగించుకోవాలన్నారు

# పరీక్షా కేంద్రాలను పరిశీలన

**ఆత్మకూరు మార్చి 13 మనంన్యూస్ :** మండల కేంద్రం ఆత్మకూరులో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శుక్రవారం ఎంపీడీవో లక్ష్మి నరసింహ పరిశీలించారు ఆత్మకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించి పరీక్ష నిర్వహణ గదులను ఉపాధ్యాయులతో కలిసి పర్యవేక్షించారు ఆత్మకూరు హై స్కూల్ నందు 300 మంది విద్యార్థులు హోలీ స్పిరిట్ పాఠశాల నందు 260 మంది విద్యార్థినిలు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఎంపీడీవో తెలిపారు పరీక్షా కేంద్రాలలో అవసరమగు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు



# ప్రమాద నివారణకు చర్యలు

మున్సిపల్ కమిషనర్‌కు వాహన చోదకులు అభినందనలు



**ధర్మవరం అర్బన్ మార్చి 13 మనంన్యూస్:** ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారుల మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేసిన ఎల్ఈడి దీపాల స్తంభాలు ఒరిగి వాహన చోధకులకు ప్రమాదకరంగా మారాయి. మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య వాటిని గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు. బత్తలపల్లి రోడ్డు మార్గం నుంచి ఎన్ ఎస్ గేట్ రోడ్డు మార్గం వరకు డివైడర్లు ఏర్పాటు చేసిన ఇనప స్తంభాలు తుప్పు పట్టి ఒరిగి పోతున్న స్తంభాలను నివారించడానికి లోతుగా వాటి ఇరువైపుల తవ్వి ఇనుప కవచంతో పాటు సిమెంట్ దిమ్మిని ఏర్పాటు చేశారు. దీంతో తుప్పు పట్టిన స్తంభం ఒరిగిపోకుండా పలువురికి వెలుగు నిచ్చే స్తంభంగా నిలిచి ఉంది.కమిషనర్ మంచి నిర్ణయం తీసుకున్నారని పట్టణ ప్రజలు చర్చించుకోవడం గమనహర్హం. ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన కమిషనర్ కు వాహన చోధకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.





## సుద్దుల సుధకు పిహెచ్డీ డాక్టరేట్ ప్రదానం



**అనంతపురం, మార్చి 13 మనంన్యూస్ :** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం గ్రామీణాభివృద్ధి విభాగంలో పరిశోధనలు చేసినందుకు గాను సుద్దుల సుధకు పిహెచ్డీ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈమె గ్రామీణాభివృద్ధి, సామాజిక కృషి విభాగం అధ్యక్షులు, పాఠ్య ప్రణాళికా సంఘం అధ్యక్షులు ఆచార్య ఎం. మునినారాయణప్ప పర్యవేక్షణలో "అనంతపురంజిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీపథకంలోదివ్యాంగుల భాగస్వామ్యం" అనే అంశంపై పరిశోధనలు చేశారు. ఇదే విషయం గురించి పలు జాతీయ,అంతర్జాతీయసదస్సులు,జర్నల్స్‌లోపరిశోధనా వ్యాసాలు వెలువరించారు. ఆమెపరిశోధనలకుగానుశ్రీకృష్ణదేవరాయవిశ్వవిద్యాలయం గ్రామీణాభివృద్ధి విభాగంలో పీహెచ్డీ డాక్టరేట్ ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమెను విభాగం ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకులు అభినందించారు.

# థింక్ గ్యాస్ భరోసా..

ఉమ్మడి అనంత జిల్లాలో సిఎన్జి.. పిఎన్జి గ్యాస్ నిరంతర సరఫరా

**అనంతపురం, మార్చి 13 మనంన్యూస్ :** అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రముఖ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలలో ఒకటైన థింక్ గ్యాస్ తన వినియోగదారులకు స్పష్టమైన భరోసా ఇస్తున్నట్లు ఆ సంస్థ చీఫ్ మార్కెటింగ్ అండ్ కమర్షియల్ ఆఫీసర్ వినోద్ కుమార్ బాలకృష్ణన్ తెలిపారు. ఈ ఉమ్మడి జిల్లాల్లో కంప్రెసెడ్ నేచురల్ గ్యాస్ సిఎన్జి, పైపులు నాచురల్ గ్యాస్ పిఎన్జి సరఫరా స్థిరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. 1955 ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద ఉన్న నిబంధనలో అమలు చేసి న్యాచురల్ గ్యాస్ సప్లై రెబలైజేషన్ ఆర్డర్ 2026ను జారీ చేయాలని భారత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సహజవాయువు అందుబాటును రక్షించేందుకు ముందస్తు చర్యగా ప్రతిబింబిస్తుంది అన్నారు. అనంతపురంలో పిఎన్జి రిటైల్ సేలింగ్ ధర ప్రస్తుతం ఎస్ సిఎంకు రూ.47 కాగా సిఎన్జి ధర ఒక ఎస్ సిఎంకు రూ. 88గా ఉందని, సత్యసాయి జిల్లాలో సిఎన్జి యొక్క రిటైల్ సీలింగ్ ప్రైస్ ఒక ఎస్ సిఎంకు రూ. 88 గా ఉందన్నారు.

# రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బోర్డు సభ్యుడు డాక్టర్ శ్రీనివాస్ మూర్తికి ఘన సన్మానం

రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ గుండుమల చంద్రప్పలు



**మడకశిర, మార్చి 13,మనంన్యూస్:** రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బోర్డు సభ్యుడిగా నియమితులైన టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తిని రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీ నారాయణ,మాజీ సర్పంచ్, టిడిపి మండల క్లస్టర్ కన్వీనర్ గుండుమల చంద్రప్ప, మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు తదిత్రులు కలసిఘనంగా సన్మానించారు. శుక్రవారం మడకశిర పట్టణంలోని తన నివాసంలో శ్రీనివాస్ మూర్తిని వారు మర్యాద పూర్వకంగా కలసి, శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జక్కేపల్లి మంజునాథ్, గుడిబండ మండలం, కరికెర పంచాయతీ టిడిపి బూత్ 57వ కన్వీనర్ హిరే తుర్పి సత్యనారాయణ, నరసింహమూర్తి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిపై మళ్లీ అవే కుట్రలు

- పైపులకు నిప్పు శోచనీయం
- ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడుగోనుగుంట్ల భూషణ్



**బత్తలపల్లి, మార్చి 13 మనంన్యూస్ :** అమరావతి నిర్మాణం మళ్లీ ఊపందుకోవడంతో జీర్ణించుకోలేని దుష్ట శక్తులు కుట్రలకు తెరలేపాయని ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ విమర్శించారు. శుక్రవారంఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అమరావతి పనులు శరవేగంగా సాగుతుండటాన్ని తట్టుకోలేక, కొందరు దుండగులు విధ్వంసానికి పాల్పడుతున్నారన్నారు. గతంలో భూసమీకరణ సమయంలో చెరకు తోటలకు నిప్పు పెట్టి రైతులను భయాందోళనలకు గురిచేసిన తరహాలోనే, ఇప్పుడు నిర్మాణ సామాగ్రినిధ్వంసంచేస్తూ నీచమైన రాజకీయానికి ఒడిగడుతున్నారు. రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనుల కోసం ఎల్అండ్ టీసంస్థతెచ్చిన భారీ పైపు లకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడం , ఈ అగ్నిప్రమాదం వెనుక అనేక అనుమానాలు ఉన్నాయి నిందితులను పట్టుకుని వెంటనే శిక్షించాలని ఉమ్మడి అనంతపురం జిల్లాసర్పంచ్లసంఘంఅధ్యక్షులు భూషణ్ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధినిఓర్వనివారుఇలాంటిదుక్షర్యాలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు.

## తమ్మడేపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి రామేగౌడ్‌కు నివాళులు

– దేవాలయం ధర్మకర్త ట్రస్ట్ సభ్యులు

**అమరాపురం, మార్చి 13,మనంన్యూస్:** అమరాపురం మండలం, తమ్మడేపల్లి గ్రామంలో వెలసిన కుంచిటిగర బసలేనవర గోత్రంనకు చెందిన కట్టేమనే శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయశీ అభివృద్ధి కమిటీ సేవాట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఇటీవలే అకాలశీగా మరణిశీచిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం వారు తమ్మడేపల్లి గ్రామంలోని స్వామి వారి దేవాలయం ప్రాంగణంలో మృతులు రామేగౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త ఎచ్. రామక్రిష్ణ రెడ్డి,సేవాట్రస్ట్ కార్యవర్గ సభ్యులు తమ్మడేపల్లి చంద్రశేఖర్ గౌడ, మద్దిహళ్లి దొడ్డేగౌడ, అరసికెరె దొడ్డన్న, గౌడనకుంట ఎన్. వి. హనుమంతరాయప్ప, గౌడరుతమ్మడేపల్లిదొడ్డేగౌడ,సెట్టురురెడ్డి,మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ ద్యామలాంభదేవికి ప్రత్యేక విశేష పూజలు

– ఆలయం ప్రధాన అర్చకులు మంజునాథ స్వామి



**అమరాపురం, మార్చి 13,మనంన్యూస్:** కుంచిటివక్కలిగర సోమేనళ్ళి గోత్రంనకు సంబందించిన వారి కుల దేవత కర్నాటకలోని హిరేగుంటనూరు శ్రీ ద్యామలాంభ దేవికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించినట్లు దేవాలయం ప్రధాన అర్చకులు మంజునాథ స్వామి తెలిపారు. ఉదయం అమ్మవారికి వివిధ అభిషేకములు, కుంకుమార్చనలు జరిపి, వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి నిచ్చి, భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.దేవాలయం అభివృద్ధికమిటీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఈప్రాంతభక్తులేకాక మడకశిర నియోజకవర్గం, కర్నాటకలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నేడు గీతా మందిరంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



- ఉచిత మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరం, సాంస్కృతిక కార్యక్రమాలు
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్

**అనంతపురం, మార్చి 13, మనంన్యూస్ :** అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న గీతా మందిరం ఫంక్షన్ హాల్ లోజనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టి సి వరుణ్ హాజరై జెండా ఆవిష్కరణ చేస్తారని అపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ తెలిపారు. జనసేన పార్టీ కార్యకర్తలు, నగర ప్రజల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అదేవిధంగా సామాజిక సేవ దృక్పథంలో భాగంగా తమ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. సభ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఓబన్న జ్ఞాపకార్థం గడార్ల పందెం

**ఆత్మకూరు మార్చి 13 మనంన్యూస్ :** మండల కేంద్రం ఆత్మకూరులో శుక్రవారం క్రీస్తు శేషులు ముటారు ఓబన్న 16వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సర్దార్ వలి దర్గా సమీపన గడార్లు ఎత్తు పందెం( ఇరుసుల పందెం) నిర్వహించారు జిల్లాస్థాయిలో పాల్గొనాలని ప్రకటన చేయడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 14 మంది యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు పోటీలలో ప్రథమ స్థానం తోపుదుర్తి గ్రామానికి చెందిన బోయ మధు ద్వితీయ స్థానం కూడేరు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బ్రహ్మానంద తృతీయ స్థానం అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నారాయణ లు గెలుపొందారు గెలుపొందిన వారికి మొదటి బహుమతి 4000 రెండవ బహుమతి 3000 మూడో బహుమతి వెయ్యి రూపాయలు ప్రధానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంకె ఆనందు పలమాసి సూరి కందుల ఓబుళపతి వాల్మీకి కులస్తులు నిర్వహణ బాధ్యతలు చేపట్టారు వివిధ ప్రాంతాల నుంచి పోటీలు వీక్షించడానికి ప్రజలు వచ్చారు



# ఫిర్యాదుల పరిష్కారంలో తొలి స్థానంలో రాయదుర్గం



### ప్రభుత్వ యంత్రాంగాన్ని అభినందించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం మార్చి 13 మనం న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో రాయదుర్గం నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. రాయదుర్గం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజా దర్బార్ ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాయదుర్గం నియోజకవర్గ ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులను అధికారులు అత్యంత బాధ్యతగా తీసుకొని పరిష్కరిస్తూ వస్తున్నారన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 690 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందన్నారు. అందులో 553 సమస్యలను పరిష్కరించా మన్నారు. తమకు అందుతున్న ప్రతి ఫిర్యాదుదా రుడికి నాణ్యమైన పరిష్కారాన్ని చూపించడం జరుగుతుందన్నారు. నిధులతో సంబంధంలేని సమస్యలను త్వరతగతిన పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నిబంధనలకు అనుకూల ంగా ఉన్న వాటిని కింది స్థాయిలో పరిశీలించి నిర్ధారించిన తర్వాత పరిష్కరిస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో అర్హత ఉన్న వారిని నిర్ధారించి ప్రాధాన్యత క్రమంలో వారికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. ఆ విధంగా సమస్యల పరిష్కారంలో అనంతపురం జిల్లాలో రాయదుర్గం నియోజకవర్గం అత్యుత్తమ నియోజకవర్గంగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. రాయదుర్గం విజన్ యాక్షన్ ప్లాన్ పర్యవేక్షిస్తున్న ప్రత్యేక అధికారి ఫిర్యాదులపైప్రత్యేకశ్రద్ధపెట్టడంతోపాటు సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందిస్తుండటం వల్లేఈస్థానంలభించిందన్నారు. ఫిర్యాదుల పరిష్కారాన్ని బాధ్యతతో చేపట్టిన అధికార యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్తులో రాబోయే ఫిర్యాదులను కూడా అంతే బాధ్యతగా పరిష్కరిస్తూ తొలి స్థానాన్ని నిలుపుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.



# రైతుల పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

- రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య
- పెనుకొండలో అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ మూడవ విడత నిధుల విడుదల కార్యక్రమం



**పెనుకొండ మార్చి 13 మనం న్యూస్ :** రైతుల పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య తెలియజేశారు. పట్టణం లోని మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం పెనుకొండ నియోజకవర్గ స్థాయి అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ పథకం మూడవ విడత విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది అస్సాం రాష్ట్రం గువాహటి నుండి, రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం నుండి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తున్న కార్యక్రమాన్ని రెవెన్యూ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన టీవీల ద్వారా ముఖ్యమంత్రి సందేశాన్ని నాయకులు, రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య మాట్లాడుతూ అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ పథకం కింద పెనుకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కలిపి 42,503 మంది రైతు కుటుంబాలకు రూ.24 కోట్ల 96 లక్షల రూపాయల నగదును రైతుల ఖాతాలోకి నేరుగా జమ చేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్, రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, కురుబ సంఘం డైరెక్టర్ శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ శ్రీరాములు, మండల కన్వీనర్ ఈశ్వర్ ప్రసాద్, తహసిల్దార్ స్వాతి, పెనుకొండ మండల వ్యవసాయ అధికారిణి చందన, సోమందేపల్లి మండల వ్యవసాయ అధికారిణి విజయభారతి, రొద్దం మండల వ్యవసాయ అధికారి రాజేష్,రొద్దం మండల కన్వీనర్ నరహరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామకృష్ణప్ప, సోమందేపల్లి మండల కన్వీనర్ వెంకటేశు, మాజీ ఎంపిటిసి క్రిష్టప్ప ,త్రివేంద్ర నాయుడు, చంద్రకాంతమ్మ, నియోజకవర్గ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల బ్యాంకు ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ నిధులు జమా

### గుడిబండ మండల వ్యవసాయ శాఖ అధికారి వీరనరేష్



**మడకశిర, మార్చి 13,మనంన్యూస్:** గుడిబండ మండలంలోని రైతుల ఖాతాల్లోకి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విడుదల చేసిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులను రైతన్నల బ్యాంకు ఖాతాల్లోకి జమా చేస్తున్నట్లు గుడిబండ మండలం వ్యవసాయ శాఖ అధికారి వీరనరేష్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మహ్లాడుతూ అన్నదాత సుఖీభవ 3వ విడత, పిఎం కిసాన్22వవిడతనిధులనుశుక్రవారంఅమరాపురం మండలంలోని అగ్రహారం గ్రామంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు చేతులు మీదుగా చెక్కును విడుదల చేయడం జరిగిందన్నారు. గుడిబండ మండలం నకు అన్నదాత సుఖీభవ ద్వారా 9578 మంది రైతులకు గాను రూ 3.83కోట్లు, అదేవిదంగా పిఎం కిసాన్ ద్వారా 8812 మంది రైతులకు గాను రూ 1.76 కోట్లు రెండు పథకాలు కలసి మొత్తంరూ 5.59 కోట్లు నిధులు విడుదల కావడంతో వాటిని రైతన్నల బ్యాంకు ఖాతాల్లోకి జమాచేస్తున్నట్లు ఏఓతిమ్మప్పవివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఇఓలు, రైతు సేవా కేంద్రం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సరస్వతి పూజ



**ఆత్మకూరు మార్చి 13 మనంన్యూస్ :** మండల కేంద్రం ఆత్మకూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శుక్రవారం సరస్వతీ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థినిలకు పరీక్షల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ఉపాధ్యాయులు తెలియజేశారు విద్యార్థి విద్యార్థినీలు సరస్వతీ చిత్రపటానికి ప్రత్యేక పూజా కార్యక్రమం చేశారు కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి నరసింహ ఎంఈఓ నరసింహారెడ్డిహెచ్ఎంలక్ష్మిదేవి ఉపాధ్యాయులు రామాంజనేయులు కుమార్ రాజా పద్మావతి పార్వతి సుజాత పాల్గొన్నారు.



# ప్రాదేశిక నియోజక వర్గముల పరిధిలోని సమస్యలు పరిష్కరించాలి



### జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ

**అనంతపురము మార్చి 13 మనం న్యూస్ ప్రతినిధి :** జిల్లాలోని జడ్పీటీసీల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కారం చేయాలని జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ ఆదేశించారు. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన స్థాయి సంఘాల సమావేశం జరిగింది. మొదటి స్థాయి (ప్రణాళిక,ఆర్థిక) సంఘ, రెండవ (గ్రామీణాభివృద్ధి స్థాయి సంఘం) స్థాయి సంఘ, నాలగవ (విద్యా, వైద్యం) ఏడవ (పనులు) స్థాయిసంఘముల,సంబంధిత అధ్యక్షుల అధ్యక్షతన జరిగింది. అలాగే 6వ (సాంఘిక సంక్షేమం) స్థాయి సంఘ, మూడవ (వ్యవసాయ స్థాయి సంఘం) స్థాయిసంఘ, 5వ స్థాయి సంఘం (స్త్రీ సంక్షేమం) సమావేశములు నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు ప్రగతి నివేదికలు వారి శాఖ ద్వారా జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను స్థాయీ సంఘ సభ్యులకు వివరించారు, అనంతరంస్థాయీసంఘ సభ్యులు వారి సంబంధిత ప్రాదేశిక నియోజక వర్గంలో గల సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పరిష్కరించవలసినదిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయగిరిజమ్మసంబంధితఅధికారులను అదేశించారు. అనంతరంకవయిత్రిమొల్లమాంబ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. ఈ సమావేశాలలో జడ్పీ ముఖ్య కార్య నిర్వహణ అధికారి జి.శివ శంకర్, ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి వెంకటసుబ్బయ్య, సంబంధిత స్థాయీ సంఘాలలోని జెడ్.పి.టి.సి. సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అనంతపురం ఆర్టీసీ బస్టాండులో డాగ్ స్క్వాడ్తో విస్తృత తనిఖీలు

**అనంతపురం మార్చి 13 మనం న్యూస్ ప్రతినిధి :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో నార్కోటిక్స్ కనుక్కోవడంలో తర్ఫీదు పొందిన జాగిలంతో శుక్రవారం అనంతపురం ఆర్టీసీ బస్టాండులో విస్తృత తనిఖీలు జరిగాయి. బస్టాండులో అనుమానితులు, వారి బ్యాగులు, లగేజీలను స్థానిక త్రీటౌన్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేశారు. సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో ఉదయం నుండీ తనిఖీలు చేశారు. డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా తనిఖీలు కొనసాగాయి. నార్కోటిక్స్ పసిగట్టడంలో తర్ఫీదు పొందిన టైగర్ జాగిలం ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించారు. సాధారణ ప్రయాణీకులకు అసౌకర్యం కల్గకుండా ఈ తనిఖీలు కొనసాగాయి. గంజాయి, అక్రమ మద్యం రవాణా జరుగకుండా లోతుగా తనిఖీలు చేశారు. అనుమానాస్పద వ్యక్తుల లగేజీలను టైగర్ జాగిలం ద్వారా లోతుగా తనిఖీ చేశారు.



# ఎన్నికల నోటిఫికేషన్ రాకనే గృహ నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

### హౌసింగ్ పీడీ శైలజ ఆదేశం

**అనంతపురం.మార్చి 13 మనం న్యూస్ ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రాకనే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ జిల్లా పీడీ ఎం.శైలజ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆమె జిల్లాలోని ఈఈలు, డీఈఈలు, ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్లు, మండలాలవారీగా ఆమె ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. నిర్దేశిత టార్గెట్లలో ముందు వరుసలో ఏయే ప్రాంతాలు ఉన్నాయి, వెనుకబడిన ప్రాంతాలు ఏవేవి ఉన్నాయన్నది వివరించారు. వెనుకబడిన ప్రాంత అధికారులు, సిబ్బంది అందరూ సమష్టిగా కృషి చేసి టార్గెట్లు పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. వరుసగాఉన్న తాధికారుల సమావేశాలు, సమీక్షలు ఉంటాయని, ఆలోగా తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా డీఈఈలు చొరవ చూపాలన్నారు. ఉగాది టార్గెట్లు ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని టార్గెట్లు పూర్తికి చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. డీఈఓలు కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పీడీ సీరియస్ అయ్యారు. ఇలాగైతే ఎలాగని ఆమె ప్రశ్నించారు. పద్ధతి మార్చుకోకపోతే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని తేల్చిచెప్పారు. అవసరమైతే జీతాల్లోకోతవిధించాల్సిఉంటుందన్నారు. సచివాలయ ఉద్యోగులతో సమన్వయం చేసుకొని వర్క్ ఇన్స్పెక్టర్లు, ఏఈలు పురోగతి దిశగా కదలాలన్నారు.



# శ్రీరామనవమి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం. మార్చి 13 మనం న్యూస్ ప్రతినిధి :** శ్రీరామనవమి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికలను తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆలయ కమిటీ చైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరి, ఆలయ ఈవో నాగేంద్రుడు ఇతర కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.నగరంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ఈ నెల 27నుంచి ఏప్రిల్ 5 వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు జరుగునన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# రోడ్డు ప్రమాదంలోమహిళ మృతి



**గుడిబండ మార్చి 13 మనంన్యూస్ :** మండలంలోని కేకాతి గ్రామసమీపాన జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది.కేకాతి గ్రామానికి చెందిన రంగమ్మ (67) ఆటో ఢీకొనడంతో తీవ్రంగా గాయపడింది. ప్రమాదంలో ఆమె తలకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హిందూపురం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు బంధువులు తెలిపారు. రంగమ్మ ప్రతిరోజు దైవభక్తితో దేవాలయాలు సందర్శించి తిరిగి నడుచుకుంటూ వస్తున్న క్రమంలో అకస్మాత్తుగా వస్తున్న ఆటోను గమనించకపోవడంతో ప్రమాదం జరిగింది. మృతురాలి కుమారుడు నరసింహమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుడిబండ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**బొమ్మనహాల్ మార్చి 15 మనంన్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి కరే గౌడ మంజునాథ్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని ఉంతకల్లు గ్రామంలో జుమ్మా మస్జిద్ నందు ముస్లిం సోదరులకు శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంజునాథ్ గౌడు ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు తన చేతుల మీదుగా విందునువడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలోతనవంతుగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. భారత దేశంలో హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ అందరూ అక్క, అన్న, బావ , బావమరిదిఅంటూకలిసిమెలిసిఅన్ని కార్యక్రమాల్లో కలిసే శుభకార్యాలయాలు జరుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సికందర్ ఖాదర్, శివరాం, శివరాజ్, సురేష్, ఆఫ్రిద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత డీజీపీ హెచ్.జే. దొర మరణం పోలీస్ రంగానికి తీరని లోటు

### దొర మృతికి విష్ణువర్ధన రెడ్డి సంతాపం

**అనంతపురం మార్చి13 మనంన్యూస్ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత డి.జి.పి హెచ్. జె. దొర మరణం పోలీస్ రంగానికి తీరని లోటని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్. విష్ణు వర్ధనరెడ్డి పేర్కొన్నారు. ఆయన మరణ వార్త తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు విష్ణు వర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో డీజీపీగా దొర అందించిన సేవలు, శాంతి భద్రతలపరిరక్షణలో చూపిననిజాయితీ,నిబద్ధత ఎప్పటికీ గుర్తుండి పోతాయని ఆయన పేర్కొన్నారు.కేంద్రంలో సి.ఐ.ఎస్.ఎఫ్ డైరెక్టర్గా దొర విశిష్ట సేవలందించారన్నారు. అలాగే పుట్టపర్తి సత్యసాయిబాబా ఆశ్రమానికి ఒక భక్తుడుగా ఆయనఅందించిన సేవలు చిరస్మరణీయమన్నారు.పదవీ విరమణ అనంతరం కూడా పోలీసువ్యవస్థలో సంస్కరణల కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమనిఅన్నారు.అతడి కుటుంబ సభ్యులకు విష్ణు వర్ధనరెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# ముస్లింల సోదర భావానికి ప్రతీక.. పవిత్ర రంజాన్

### జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్



**అనంతపురం, మార్చి 13 మనం న్యూస్ ప్రతినిధి :** పవిత్ర రంజాన్ మాసం సోదర భావానికి ప్రతిరూపమని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ తెలిపారు.శుక్రవారం సాయంత్రం అనంతపురం నగరంలోని రెవెన్యూ కల్యాణ మండపం (కృష్ణ కళామందిరం)లోపవిత్రరంజాన్మాసం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, అనంత రెవెన్యూ క్రీడ, స్పోర్ట్స్ అసోసియేషన్, అనంత రెవెన్యూ ఉద్యోగుల రుణ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ప్రప్రదమంగా రెవెన్యూ ఉద్యోగఉపవాసదీక్షకులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ మలోల, రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామకృష్ణారెడ్డి, రామ్మో హన్, ఆనంద్, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక నమాజు, దువా ప్రార్థనలు జరిగాయి.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ ప్రేమ, కరుణ, శాంతి, సహనం దాతృత్వం లాంటి ఆచరణలు ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఉంటాయన్నారు. సమాజంలోని ప్రతి ముస్లిం ఎంతో నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు పాటిస్తూ ఆధ్యాత్మిక చింతనతో 30 రోజులపాటు కఠోర దీక్షలను పాటించడం స్ఫూర్తిదా యకమన్నారు. ప్ర ప్రథమంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమైనదన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ముందస్తుగా ముస్లిం సమాజానికి పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.డిఆర్ఓ మాలోల మాట్లాడుతూ క్రమశిక్షణ మారుపేరుగా సమానత్వం, ధార్మిక చింతనకు మార్గదర్శిగా పవిత్ర రంజాన్ మాసం నిలుస్తోందన్నారు.విశ్వ మానవ కళ్యాణ కోసం విశ్వ ప్రభువును ప్రార్థించే పవిత్రమైన మాసం రంజాన్ అన్నారు.ఇది సమాజంలోని బీద సాధల పట్ల సానుభూతి చూపాలని నిర్దేశిస్తుందని తెలిపి అందరికీ ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎన్నడు లేని విధంగా అనంతపురం జిల్లా కేంద్రంలో రెవెన్యూ ఉద్యోగులు ఇలాంటి గొప్ప కార్యాన్ని



చేపట్టడం ఎంతో ఆదర్శనీయం అయ్యిందన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రతి ఏటా అనంతపురంలో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు జేసీ తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల వల్ల నైతిక ఆధ్యాత్మిక ప్రయోజనాలు కనిపిస్తాయన్నారు.ముఖ్యంగా మనుషులు ఆత్మ విగ్రహం శక్తిని పెంపొందిస్తుం దని తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులు పవిత్ర రంజాన్ మాసంలో దైవ విధేయతను చాటు కుంటా రన్నారు. 30 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షల సాధన వల్ల దైవ ప్రసన్నతను పొందుతా రన్నారు. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ఆయన అభినందనలుతెలిపారు.ఈకార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులసంఘంజిల్లాఅధ్యక్షులుఆర్.ఎం. దివాకర్ రావు, సత్య సాయి జిల్లా అధ్యక్షులు మైనుద్దీన్, స్పోర్ట్స్ వన్ కల్చరల్ అధ్యక్షులు సంజీవరెడ్డి శ్రీనివాసమూర్తి రాష్ట్ర నాయకులు సోమశేఖర్, జిల్లా మైనార్టీ శాఖ అధికారి రామ సుబ్బారెడ్డి, రెవెన్యూ డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు పలువురు ముస్లిం మత పెద్దలు రెవెన్యూ ఉద్యోగ ఉపవాస దీక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**ఆత్మకూరు మార్చి 13 మనంన్యూస్ :** అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు నగదు జమ చేస్తున్న సందర్భంగా మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి అధికారులు రైతులు పలాభిషేకం చేశారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ద్వారా 4000 పిఎం కిసాన్ ద్వారా 2000 రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందన్నారు రైతులు తమ తమ ఖాతాల్లో సరిచూసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి నరసింహ వ్యవసాయ సిబ్బంది టిడిపి నాయకులు మూడిండ్ల అదేప్ప తిక్క స్వామి మల్లన్న మంద హక్కులన్నా రైతులు పాల్గొన్నారు

# ఉరవకొండ నియోజక వర్గానికి ఇంటింటికి త్రాగునీటి పథకం

### రూ.480 కోట్లు మంజూరు చేస్తూ మంత్రివర్గ సమావేశంలో ఆమోదం



**అనంతపురం మార్చి 13 మనం న్యూస్ ప్రతినిధి :** ఇంటింటికి త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉరవకొండ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ద్వారా త్రాగునీరు అందించే కార్యక్రమం కోసం రూ.480 కోట్లు నిధులు విడుదల చేసింది. శుక్రవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించింది.ఉరవకొండ నియోజక వర్గంలో ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా - ఈ పథకం అమలుకు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేకంగా కృషి చేశారు.అదేవిధంగా రాయదుర్గం నియోజకవర్గంలో కూడా ఇంటింటికి త్రాగునీరు అందించే ఉద్దేశంతో రూ.380 కోట్లు నిధులు విడుదల చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది.

# అనంతలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కొనసాగింపు

### పలు ప్రాంతాలను పరిశీలించిన కమీషనర్ జశ్వంత రావు



**అనంతపురం మార్చి 13 మనం న్యూస్ ప్రతినిధి :** రోజవారి పారిశుధ్ద్య పనుల పర్యవేక్షణలో బాగంగా నగరంలోని రామ్ నగర్, 2వ రోడ్డు, 1వ రోడ్డు నీలిమా టాకీస్ ఏరియాలలో స్వీపింగ్ పనులను శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు పరిశీలించారు. అనంతరం రైల్వే స్టేషన్ రోడ్డు, సుభాష్ రోడ్డు , రాజు రోడ్డు, గుత్తి రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్ రోడ్డులలో జరుగుతున్న పారిశుధ్ద్య పనులను పరిశీలించారు.నగరంలో శానిటేషన్ పరిస్థితులను మెరుగు పరచడమే లక్ష్యంగా అనంతపురం నగర పాలక సంస్థ ప్రత్యేక శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతోందన్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా 2వ డివిజన్లో 1వ రోజు రాజహంస అపార్ట్మెంట్ నుండి గుత్తి రోడ్డు ఏరియాలో శానిటేషన్ పనులు నిర్వహించారు. ఈ డివిజన్ లోని ఎన్టీఆర్ మార్గ్ రోడ్డు, గుత్తి రోడ్డుల నుండి నగర సరిహద్దు వరకు చేపట్టిన శానిటేషన్ పనులను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ ఇంచార్జ్ బి.ఎల్. నరసింహ, 3వ,4వ స్వర్ణ వార్డుల శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ జస్వంత రావు మాట్లాడుతూ ప్రధాన రహదారులు, కాలనీలు, పబ్లిక్ ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించడమే ప్రధాన లక్ష్యమన్నారు.చెత్త సేకరణ వ్యవస్థను మరింత సమర్ధవంతంగా అమలు చేసి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.డ్రైనేజ్ కిరువైపులా పిచ్చి మొక్కలు, కంప చెట్లు, రాళ్లు, చెత్త వాటిని పూర్తిగా తొలగించినప్పుడే పారిశుధ్ద్యం మెరుగ్గా కనిపిస్తుందన్నారు. దోమల నివారణకు ఫాగింగ్,అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తుగా చర్యలు తీసుకునే విధంగా మెరుగైన శానిటేషన్ పనులు, డ్రైనేజ్ శుభ్రపరిచే కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. నగరంలో శానిటేషన్ పరిస్థితులను అధికారులతో కలిసి తాము నిరంతరం పరిశీలిస్తున్నా మన్నారు. నగరాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ప్రజలందరూ అనంతపురము నగపాలక సంస్థకు సహాయ,సహకారాలు అందించాలని ఆయన కోరారు.అనంతరం గుత్తి రోడ్డులోని అన్నక్యాంటీన్, సందర్శించి టోకెన్ నమోదు, ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, సమయ పాలనలను పరిశీలించారు.తదుపరి తిలక్రోడ్డు,శ్రీ కంఠం సర్కిల్, ఆర్.ఎస్.రోడ్డు,ఆర్ట్సుకాలేజ్రోడ్డు,మున్సిపల్ షాపింగ్కాంప్లెక్స్ , ఫ్లైఓవర్ బ్రిడ్జి, నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు నుండి రుద్రంపేట వరకు ఉన్న సర్వీస్ రోడ్లలో జరుగుతున్న పారిశుధ్ధ్య పనులను ఆయన పరిశీలించారు.పారిశుధ్యపనులను సంబం ధిత శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలు ఎప్పటికప్పుడు చేయిం చాలని కమిషనర్ ఆదేశించారు.



## ఘనంగా తొలి తెలుగు కవి రచయిత్రి మెల్లమాంబ జయంతి

**– మొల్లమాంబ విగ్రహ ఏర్పాటుకి భూమిపూజ**



**హిందూపురం (మనం న్యూస్) మార్చి 13:** హిందూపురం శాలివాహన కుమ్మర సంఘం ఆధ్వర్యంలో తొలి కవి రచయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగులో రామాయణాన్ని రచించిన మొల్లమాంబ విగ్రహం దేవస్థానం సర్కిల్లో ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.మొల్లమాంబ విగ్రహ ఏర్పాటుకు స్థానిక సుగూరు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం సర్కిల్ నందు మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టరు సురేంద్రబాబు, వీరయ్య తదితరులు భూమి పూజ చేశారు.శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ శాలివాహనుల అభివృద్ధికి కోసం పని చేస్తున్నారని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ భేవనహల్లి ఆనంద్,రాము ఐటీడీపీ సురేష్ శాలివాహన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గడ్డి విత్తనాలు పంపిణీ



**గాండ్లపెంట, మార్చి 13 మనం న్యూస్ :** మండలంలోని పాడిపశుల రైతులకు అవసరమైన పశుగ్రాసం గడ్డి విత్తనాలను శుక్రవారం మండల పశు వైద్యాధికారి చెన్నకేశవులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ 75% సబ్సిడీతో రైతులకు గడ్డి విత్తనాలను అందజేస్తున్నట్లు తెలిపారు. కేజీ జొన్నలు పూర్తి గా రూ. 92 ఉండగా, ఇందులో సబ్సిడీ రూ. 69 ఫోను కేజీ కి రూ. 23 చొప్పున జొన్నలు రైతులకు అందజేస్తున్నట్లు పశువైద్యాధికారి తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని మండలంలోని పాడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పశువైద్యాధికారి చెన్నకేశవులు తెలియజేశారు.

## భారత్ గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసిన ఎంఆర్ఓ



**నంబుల పూలకుంట మార్చి 13 మనం న్యూస్:** తనిఖీ సందర్భంగా గ్యాస్ సిలిండర్ల స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ రికార్డులు, వినియోగదారుల నమోదు పుస్తకాలు మరియు ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించారు. అదేవిధంగా భద్రతా చర్యలు, అగ్నిమాపక పరికరాల లభ్యత, వినియోగదారులకు సంబంధించిన ధరల బోర్డులు మరియు సూచనలు ప్రదర్శనలో ఉన్నాయా అనే అంశాలను కూడా పరిశీలించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్లను పారదర్శకంగా మరియు సమయానికి పంపిణీ చేయాలని, అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్ గారు ఏజెన్సీ సిబ్బందికి సూచించారు. అలాగే హోటల్స్ యాజమాన్యం కమర్షియల్ సిలిండర్లకు బదులుగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగించినట్లయితే వాటిని స్వాధీనం (గావఅఓవ) చేసి 6ూ కేసులు నమోదు చేయబడతాయని సంబంధిత వారికి తెలియజేయబడింది.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

**పరిగి (మనం న్యూస్) మార్చి 13:** శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం పరిగి మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సరస్వతి పూజ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పరిటాల అనిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 75 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే రైటింగ్ ప్యాడ్‌లు, పెన్లు, పెన్సిళ్లు, ఎరేజర్లు, షార్ప్నర్లు, స్కేల్ వంటి విద్యా సామగ్రిని అందజేశారు. విద్యార్థులు రాబోయే పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం కావడానికి ఈ సామగ్రి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పరిటాల అనిల్ మాట్లాడుతూ...పదో తరగతి విద్యార్థుల జీవితంలో ఎంతో కీలకమైన దశ అని, ఈ దశలో సాధించే ఫలితాలు వారి భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అలాగే విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని, ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలని ఆయన ప్రోత్సహించారు. ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ప్రోత్సాహంగా ఈ పరీక్షా సామగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అవకాశం కల్పించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృపా సత్యరాజ్ కి, స్కూల్ చైర్మన్ అశ్వత్థ కి పరిటాల అనిల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# గుత్తి కోట ఉత్సవాలకు సర్వం సిద్ధం

**– జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్**



**గుత్తి, మార్చి 13: మనం న్యూస్ :** గుత్తి కోట ఉత్సవాల కోసం ఈనెల 14,15వ తేదీలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సర్వం సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం గుత్తి పట్టణంలోని ఫుట్ బాల్ గ్రౌండ్ లో గుత్తి కోట ఉత్సవాలు – 2026 కోసం చేపడుతున్న ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ శనివారం, ఆదివారాలలో నిర్వహించే గుత్తి కోట ఉత్సవాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈరోజు రాత్రిలోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ లో స్టేజ్, స్టాల్స్, ఫుడ్ కోర్టుల ఏర్పాటు వెంటనే సిద్ధం కావాలని, ప్రోటోకాల్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వీక్షకులను ఆకట్టుకునేలా ఏర్పాటు ఉండాలని సూచించారు. శానిటేషన్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలన్నారు. వివిపిల ఎంట్రీ, ఎగ్జిట్ జాగ్రత్తగా ప్రణాళిక వేసుకోవాలన్నారు. అన్ని రకాల ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన పనులను బాధ్యతగా నిర్వహించాలని, అందరూ సమన్వయంతో ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆదేశించారు. ఆదివారం నిర్వహిస్తున్న హెరిటేజ్ వాక్ కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. గుత్తి కోట వారసత్వం గురించి అందరికీ తెలిసేలా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, గుంతకల్లు ఆర్డీవో ఆర్బిఎస్కె.శ్రీనివాస్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, డిఎల్డిఓ విజయలక్ష్మి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్యా, జిల్లా హార్టికల్చర్ అధికారి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, డిఎస్డిఓ మంజుల, ఆర్కియాలజీ ఎడి స్వామినాయక్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, తహసీల్దార్లు హరికుమార్, పుణ్యవతి, ఉషారాణి, రమాదేవి, ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో ఎంఓయు కుదుర్చుకున్న సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్



**పుట్టపర్తి మార్చి 13 మనం న్యూస్:** పుట్టపర్తిలోని సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, అనంతపురంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్ టి ఐ హెచ్) అవగాహన ఒప్పందంన్ని శుక్రవారం కుదుర్చుకున్నారు. సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఐపిఆర్ సెల్ "మేధో సంపత్తి హక్కులపై అవగాహన కల్పించారు. అనంతపురంలోని ఆర్.టి.ఐ హెచ్. సీఈఓ డాక్టర్ .హాఫీజ్ బాషా మాట్లాడుతూ ఇన్నోవేషన్, ఎంట్రెపునర్షిప్ ల కు మద్దతు ఇవ్వడంలో . ఆర్టిఐహెచ్ భారత ప్రభుత్వ ఇనిషియేటివ్ అయిన రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎమ్మెస్ ఎం పెర్ఫార్మెన్స్, (ఆర్ఏఎంపి., ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఏపీ ఎంఎస్ఎమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో కలిసి పనిచేస్తుందని ఆయన వివరించారు. రెండు కార్యక్రమాలకు ప్రపంచ బ్యాంకు మద్దతు ఇస్తుందని ఈ కార్యక్రమాల ద్వారా, ఆర్టీఐహెచ్ ఔత్సాహిక వ్యవస్థాపకులకు వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలు (డిపిఆర్‌లు) తయారు చేయడం నుండి వివిధ ఏజెన్సీల నుండి గ్రాంట్లు ఆర్థిక సహాయం పొందడం వరకు మార్గదర్శకత్వం అందించడం ద్వారా వారికి మార్గనిర్దేశం చేస్తుందని , మద్దతు ఇస్తుందని డాక్టర్ బాషా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఊహించిన "ఒక కుటుంబం ఒక వ్యవస్థాపకుడు" చొరవ కింద వ్యవస్థాపకతను ప్రోత్సహించడం ఈ ప్రయత్నాల లక్ష్యం.ఈ సెషన్‌లో, 55 మంది ఔత్సాహిక విద్యార్థి వ్యవస్థాపకులు,చిన్న, మధ్య తరహా పరిశ్రమల వ్యాపార వేత్త లు ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యవస్థాపక అవకాశాలు ఆవిష్కరణ మద్దతు విధానాలపై అవగాహన నిర్వహించారు. సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరికృష్ణన్, మేధో సంపత్తి హక్కుల (ఐపిఆర్) సెల్ సమన్వయకర్త ప్రొఫెసర్ ప్రశాంతి , ప్రాజెక్ట్ , పేటెంట్ల కోసం దరఖాస్తు చేసుకోవడం , పరిశోధన, ఆవిష్కరణ గ్రాంట్లను కోరే ప్రక్రియను వివరించే సాంకేతిక పరిజ్ఞానాన్ని వివరించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సరస్వతి దేవి పూజ

**– విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి**

**– విద్యార్థులకు కలం, యాడ్స్ పంపిణీ చేసిన విద్యార్థిని గౌరీ శ్రీ**



కుందుర్పి, మార్చి 10 మనం న్యూస్ : పదవ తరగతి విద్యా అభ్యాసం చేసి విద్యకుసుమాలు మిపైన తల్లిదండ్రులు ఎన్నో ఆశలును పెట్టుకున్నారని, ఆ ఆశలను ఆచరణలో సఫలం చేయాలని మీరు ఉన్నత స్థాయికి ఎదగాలని , ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, గోపినాథ్, స్కూల్ కమిటీ చైర్మన్,యం, రాంబాబు, విశ్రాంతి ఉపాధ్యాయుడు, సత్యనారాయణ శాస్త్రి,లు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల ఆధ్వర్యంలో సరస్వతి పూజ కార్యక్రమం చేపట్టారు. తొలత సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి, ప్రత్యేక పూజలు, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేశారు. పదవ తరగతిలో విద్యార్థిని విద్యార్థులు అందరూ సక్రమంగా పరీక్షలను రాసి మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని, పాఠశాల ఉపాధ్యాయులకు ఎన్ని గంటలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సరస్వతి అనుగ్రహంను విద్యా కుసుమాలు పొందారు. కుందుర్పి గ్రామానికి చెందిన శుక్రవారం విద్యార్థిని గౌరీ శ్రీ పుట్టినరోజు సందర్భంగా పదవ తరగతిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంత మందికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్ పంపిణీ చేసి ఆ విద్యార్థిని తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈనెల 16న పదో తరగతి పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి బాగా పరీక్షలు రాసి తల్లిదండ్రులు పెట్టుకున్నా ఆశయాలు నెరవేర్చే విధంగా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. కె . పి.గోపాల్ గౌరీ శ్రీ గార్మెంట్స్ తన కుమార్తె గౌరీ శ్రీ జన్మదిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఆ పాఠశాల కమిటీ ,చైర్మన్, చైర్మన్, రాంబాబు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు, సత్యనారాయణ శాస్త్రి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

